# చలి-చీకటి-అబ్బాయి



వల్లూరి విజయకుమార్

రమా మహలుకి కాస్తంత దూరంలో రిక్షా ఆపాడు రంగడు. రాత్రిపదికావస్తున్నాది. మరికాస్సేపట్లో మొదటి ఆట విడిచిపెడతారు. రోడ్డుమీదజనం అట్టే లేరు. చలిగా వుంది.

రిక్షాలో ముణగ దీసుకొని కూర్చున్నాడు రంగడు. చలి కాలం ప్రారంభమయింది. బీడీ తాగితే బావుణ్ణు వెచ్చగా. బద్ధకంగా లేచి నిల్చున్నాడు. ఇందాక కాల్చి ఆర్పేసిన సగం

బీడీ ముక్క చెవిలోంచి తొంగి చూస్తూంది. అగ్గిపెట్టె కోసం చెయ్యి జేబులో తడుము లాడింది.

అగ్గిపెట్టెకి అగ్గిపుల్లకి పొత్తు కుదరడం కష్టంగా వుంది. అగ్గిపెట్టె నెమ్మెక్కుంది.

"ఛ ఎదవ సన్నాసి. దీనికేంరోగం" విసుక్కున్నాడు రంగడు. ఈసారి చిరచిరలాడింది అగ్గిపుల్ల? అగ్గిమంటలో రంగడి బీడీముక్క ఎర్రబడిగుప్పుమంది.

"అబ్బ! పానం చల్లగుంది" చల్లటి చలిలో రంగడి వేడి నిట్టూర్పు కలిసిపోయింది.

ఆట విడిచిపెట్టాక ఆఖరి బేరం చూసుకుని గుడిసెకెలిపోవాలి. అచ్చెమ్మ కూడు తినకుండా కూర్చొనుంటుంది.

అచ్చెమ్మకోసం మూరెడు జాజిపూలు కొన్నాడు రంగడు. సీటుకింద పెట్టెలో జిరితాకు పొట్లంలో దాచాడు దండని. చీకట్లో అచ్చెమ్మ కొప్పులో జాజులు ఘుమఘుమలాడితే చాలు. సావురాయిలా సందిట్లో ఒదిగిపోతుంది అచ్చెమ్మ.

"దానికి నేనంటే పానం" అచ్చెమ్మ ఊహలు రంగడిని తొందర చేస్తున్నాయి. ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి

ఆటయిపోవచ్చినట్టుంది. హాల్లోంచి జెండాపాట వినిపిస్తున్నాది. ఈ లోగానే చాలా మంది వచ్చేస్తున్నారు గేటుతోసుకుని.

సినిమా పాతదవటంవల్ల జనం అట్టే లేరు.

రండి బాబూ...రండి. గేటు ముందు రిక్షావాళ్ళు గొణుగుతున్నారు గట్టిగా. అప్పుడప్పుడు ఇనప బెల్లుని తాటలాగి ఠంగు ఠంగు మనిపిస్తున్నారు.

"గరమ్ గరమ్ చన్నాలా అటుకులు" గొంతు చించుకుంటున్నాడు బండివాడు అటుకుల మున్నుమీద బొగ్గులారిపోయిన చిల్లి కుండని యిటూ అటూ కదుపుతూ.

తనని దాటుకుపోతున్న వాళ్ళ వైపు ఆశగా చూస్తూ పిలుస్తున్నాడు రంగడు.

మరో రెండునిముషాల్లో వయసులో వున్న వోజంట గేటుదాటింది.

రండి బాబూ....రండి రిక్షావాళ్ళు పిలుస్తున్నారు. ఆ జంట మెల్లిగా. హుందాగా ముందుకి సాగిపోతున్నాది.

అబ్బాయికి మహావుంటే ఇరవై ఏళ్ళుంటాయి. బిగువయిన పేంటు....పంట్లంలో కూలిన బొమ్మల రంగుల చొక్కా.... ముక్కద్దాల మీద నల్లటిజుత్తు విరబోసుకుంది. అతని చెయ్యి ఆ అమ్మాయి చేతిని గట్టిగా పట్టుకుంది. మరో చెయ్యి అప్పుడప్పుడు జుత్తుని చెవుల మీదకినదుతున్నాది.

"భాస్కర్, చాలా అలస్యం అయి

పోయింది. ఇంట్లో యెదురు చూస్తుంటారు.''

అతను అవున్నట్టు తలూపాడు. "రిక్షాలో వెళ్దాం. విన్ను మీ ఇంటి దగ్గర దిగ పెట్టి నేను హాస్టల్‌కి వెళ్ళిపోతాను" అన్నాడు.

ఆ అమ్మాయి నవ్వింది. తననీ దాదాపు అతని వయస్సే ఉత్తాయి రంగు చీరె అదే రంగు జాకెట్టు

''ఏయ్ రిక్షా'' అతను పిలిచాడు.

''బాబూ''

అప్పుడే అతను రిక్షావాడి వునికొని గుర్తించినట్టు వులిక్కిపడ్డాడు.

''ఏం చిరాగ్గా చూసాడు.

ఆ అమ్మాయి బిగదీసుకు కూర్చుంది రంగడికి దంతా అలవాటే.

మహారాజులు రిక్షా లెక్క తిరుగుతాడు, ఎవరన్నా చూస్తే మాత్రం పిరికి అయి పోతారు.

అగ్గి పెట్టిప్పించండయ్యా ... లైటె

ప్రేమికురాలు ప్రక్కనున్నంతసేపూ తన మనస్సంతా ప్రేమ సామ్రాజ్యమయం అని వర్ణిస్తూ ఆమె దూరమవగానే పరాయి శరీరాలకోసం ప్రాకులాడేవాడూ ఒక ప్రేమికుడేనా? భర్తగా తన కర్తవ్యాన్ని ఎంతవరకు నిర్వర్తించగలడు?!

"రండి బాబూ'' అవసరం లేక పోయినా సీటు దులిపాడు రంగడు.

''పద్మా, యెక్కు'' అన్నాడు భాస్కర్ బేరమాడ కుండానే.

రంగడు రిక్షాకి టాప్ వేసాడు. విమ్ముకున్న గుడ్డలోంచి మెతక వాసన వేస్తున్నాది. భాస్కర్ చొక్కాకి పులుము కొన్న సెంటు గుబాళిస్తూంది.

అతను చిరాగ్గా జేబులోంచి సిగరెట్టు పెట్టె తీసాడు. అందులోవున్న ఒక్క సిగరెట్టూ అతని పెదాల కతుక్కు పోయించి. అగ్గిపుల్ల యెర్రబడింది.

లిగించు కోవాల రంగడి దోసిట్లో అగ్గిపుల్ల వెలిగింది. దీపం వెలిగించు కుంటూ వోరగా చూసాడు రంగడు. గూట్లో గువ్వల్లా కూర్చున్నా రిద్దరూ. అతగాడి చెయ్యి ఆమె నడుం చుట్టూ బిగుసు కుంది. పక్కన మరో మనిషికి చోటివ్వకుండా లేపి అతడి నానుకుండా అమ్మాయి వల్లటి చీకట్లో వెళ్ళుగా.

రంగడు రిక్షాని నాలుగయిదడుగుల దూరంతోశాడు. దాంతోపాటే పరుగు లాంటి అంగలు వేశాడు. కాస్త వేగం పుంజుకోగానే సీటుమీదున్నాడు రంగడు

హెయ్.... బెల్లు తంగుమంది. రోడ్డు మధ్యన వానన చూస్తున్న నల్లకుక్క కంయ్‌మంది. వెనక్కిచూస్తూ పక్కకి పరిగెత్తింది.

"గాంధీ చౌక్ వైపు పోనీ!"

రంగడు బేరం అడగనూ లేదు. అతను చెప్పనూ లేదు ఇలాంటి మారాజులతో బేరాలాడకూడదు. వాళ్ళే తోచి నంతిస్తారు. అది పుచ్చుకుంటే చాలు. సాధారణంగా మారాజులకి యెక్కువే యివ్వాలని తోస్తుంది.

రంగడికి తన సర్వీసులో యింత చక్కటి జంట నెక్కించుకున్నట్లు జ్ఞాపకం లేదు. రిక్షా వెనక చక్రానికి తగిలించిన రెండు మువ్వలు ఘల్లుమంటున్నాయి.

"పద్మా!" అస్పష్టంగా వినిపించింది రిక్షాలోంచి.

"ఊఁ...."

రంగడికి ఆ అమ్మాయి గొంతు వింటూంటే లచ్చమ్మ కంఠంలాగేవుంది.

లచ్చి కాస నల్లగుంటుంది కానీ ఈ పిల్ల కెందులో తీసిపోద్ది....?"

అయితే తను?— అదే. ఆ అమ్మాయితో లచ్చిని పోల్చుకుంటే బాగానే వుంది రంగడికి. కానీ ఆ అమ్మాయి పక్కనున్న అబ్బాయితో తన్ని పోల్చు కుందుకే మనసొప్పడం లేదు.

చదువుకున్న బాబు.... రాజాలా వున్నాడు. ఆ పాంటూ షొక్కా అలా బోళ్ళు తొడిగితేనే అందం. అంతేగానీ...

రిక్షా నెమ్మదిగా సాగిపోతున్నది. వెన కాల కూచున్న యిద్దరూ తెగ కులుకు తున్నారు. గాజులు గల గల మంటూ మువ్వల శబ్దానికి పోటీపడుతున్నాయి.

రంగడు సరకాయించి వింటే వెచ్చని నిట్టూర్పుకూడా వినిపించేదే!

"రోజూ ఇలాగే వుంటే ఎంతో బావుంటుంది కదూ భాస్కర్!"


"రోజూనా.... యిలాగే.... యిదే సినిమా చూస్తూ. ఇదే రిక్షాలో యిదే రోడ్డమ్మట వెళితే నాకు మాత్రం బావుం డదనుకో" భాస్కర్ నవ్వేశాడు.

పద్మ మరింత పక్కకి జరిగింది. "నువ్వు తియ్యగా మాట్లాడతావుభాస్కర్ నీ మాటలు వింటూంటే ఇంకా యింకా వినాలనిపిస్తుంది నాకు."

రంగడికి వాళ్ళ మాటలు స్పష్టంగా వినిపిస్తూనే వున్నాయి.

పెళ్ళయిన కొత్తలో లచ్చమ్మ కూడా ఇలాగే అనేది. పల్లెటూరి లచ్చమ్మవొళ్లో తలెట్టుకుని బస్తీకబుర్లు చెబుతూవుంటే రంగడికి హాయిగా వుండేది. వాడి మాటలు వింటున్న లచ్చమ్మ కళ్లు చీకట్లో మిలమిల వెలిగే నక్షత్రాలనిపించేవి.

"మా వాళ్ళ నొప్పించి. నన్ను తొందరగా పెళ్లి చేసుకో భాస్కర్. నిన్ను




విడిచి నేనెక్కువ కాలం వుండలేను.'' పద్మ అతడి చేతిని గట్టిగా పట్టుకుంది,

రంగడు ఆ క్షణంలో వెనుతిరిగి చూస్తే ఆ అమ్మాయి కళ్ళలో తరుక్కుమనే ఆశ కనిపించేది. అతను వెనక్కి తిరగలేదు, వాళ్ళమాటలు వింటున్నాడు. అహ....అవే వినపడుతున్నాయి.

భాస్కర్ పెద్దగా నిట్టూర్చాడు. ''పద్మా నీ కెప్పుడూ తొందరే. యిప్పుడుమాత్రం నాదానివి కావా?''

రంగడికీ జవాబు రుచించలేదు.పాపం ఆ అమ్మాయి అంతిదిగా అడుగుతుంటే యిదా జవాబు! 'అట్లాగే' అనొక్క మాటంటే ఆ పిల్లెంత సంతోషించుద్ది?

ఏదో. చదుకున్న బాబులు యిట్టాగే మాట్టాడతారు గాబోలు.

లచ్చమ్మ కూడా తనని గుడిసెకాడి యేపసెట్టు కింద యిలాగే అడిగింది. అప్పుడు తనిలాగే ఊకొట్టి వూర్కున్నాడా? లచ్చమ్మని బుజ్జగించాడు. సందిట్లోకి తీసుకుని ముద్దు పెట్టాడు. అమ్మతోడు లచ్చీ, విన్ను కచ్చితంగా మనువాడతా. నా మాటినుకో' అంటూ లచ్చమ్మ చేతిలో వొట్టెయ్యలేదూ?...

''నా కెందుకో భయంగా వుంది భాస్కర్....'' పద్మ కంఠంలో వణుకు అస్పష్టంగా వుంది.

''ష్.... యెప్పటూ యిదే ఆలోచింప

కూడదు. బీ హాపీ ...'' భాస్కర్‌నవ్వాడు. యీ యేడాదితో నా చదువయి పోతుందా. ఆ తర్వాత ఉద్యోగం దొరగ్గానే మా వాళ్ళతో చెప్పి....కొంతకాలం వోపిక పట్టాలి మరి....సమస్యని దూదిలా వూదే సాడతను తేలిగ్గా.

"నన్ను నువ్వు మాత్రం. చాలా అల్లరి పెట్టేస్తున్నావు పద్మా....యిప్పుడు తిన్నగా రూంకి వెళతానా. నిద్దర పట్టదే! ఊహూ....యెంత ప్రయత్నించినా నిద్ర పట్టదు. పోనీ చదువుకుందామని ప్రయత్నిస్తానుకో....అబ్బే లాభం లేదు. అప్పుడూ నీ ఆలోచనలే....భాస్కర్ తనెంతగా పద్మకోసం తపించి పోతున్నాడో వర్ణించాడు.

'బాగానే వుంది అబ్బాయిగారి సంగతి రూంకెళ్ళగానే నిద్రపోవటమా! చదుకోవాలి గానీ....చూడు భాస్కర్. నా కోసం ఈ వొక్క రెండు నెలలూ కష్టపడి చదివితే ఆ తర్వాత నే నెప్పుడూ నీ దాన్నేగా!

'ప్చ్.''

రంగడు వులిక్కి పడ్డాడు. ఏమిటది? యేం జరిగింది?

"ష్. ఛీ'' యెంత సిగ్గులేదో పద్మ గుసగుస లాడుతున్నట్టన్నా రంగడి చెవిలో పడ్డాయి గుసగుసలు.

ఆ అమ్మాయి కొంచెం పక్కకి జరిగినట్టుంది. రిక్షా కుదిపింది.

రంగడి వొళ్ళు జివ్వు మంది.

రిక్షా మరో రెండుగజాలు పరిగెత్తింది ఆనందంగా.

కీచుమంటూ బ్రేకు పడింది. రంగడు రిక్షా దిగాడు. ఎవడో సైకిల్ మీద వెళ్తున్నాడు. యీల పాట సైకిల్‌తో పాటే కదులు తున్నాది.

"ఏమిటీ?'' రిక్షాలోంచి అతను తొంగి చూస్తాడు.

"రిక్షా చెయినూడి పోయిందంతే.... ఒక్క నిముసంలో యేసేస్తాలెండి.'' రంగడు రిక్షా వెనక్కి వెళ్ళాడు.

"ఊ'' త్వరగా కానీ....అతను విసుక్కున్నాడు.

రంగడు చైను సరిగ్గా లాగి పళ్ళ చక్రం మీద పెట్టి రిక్షాని కాస్త ముందుకి తోసాడు. చైను గాడిలో పడింది.

పద్మ దాదాపు భాస్కర్ వొళ్ళో వాలిపోయింది. అతని చేతులు ఆమె నడుం చుటూ వున్నాయి అతగాడి ముఖం ఆమె చెంపలని తాకుతున్నట్టు లీలగా అనిపించింది రంగడికి.

సిగ్గుపడ్డాడు రంగడు.

జరజర పాకిపోయింది. రిక్షా...నల్లటి చీకట్లో....అదే రంగురోడ్డు మీద. ప్లాట్‌ఫాం మీది ముష్టివాడి దగ్గుని దాటేసింది. లైటారి పోయిన దీపస్తంభానికి కట్టేసున్న గాడిద చెవులు రిక్కించి పక్కకి చూసింది.

"భాస్కర్ .... భాస్కర్ నే యిక్కడే దిగిపోతా. యీ పక్క సందులోనే మా యిల్లు!

రిక్షా మరికాస్త ముందుకి వెళ్ళి రోడ్డు పక్కగా ఆగింది.

రంగడు మెడతిప్పి వెనక్కి చూశాడు. భాస్కర్ చేతులచుట్టూవున్న ఆఅమ్మాయి నడుం దూరం జరిగింది.

"గుడ్‌నైట్ భాస్కర్!" ఆమెకిందకి దిగిపోయింది.

అతను గట్టిగా ఆమె అర చెయ్యి నొక్కాడు. గుడ్‌నైట్.... స్వీట్ డ్రీమ్స్!

రిక్షా కదిలింది. ఇంకా గాంధీ చౌక్ రాలేదు. మరో పది నిమిషాలు! రంగడు గబగబా తొక్కుతున్నాడు.

మువ్వలు ఘల్లు ఘల్లు మంటున్నాయి. బిక్కు బిక్కుమంటూ వెలుగు తున్నది ముందున్న నూనె దీపం.

"ఏయ్!"

రంగడు వెనక్కు చూశాడు. రిక్షా లోంచి బాబు యెందుకో పిలుస్తున్నాడు. ఆ పిల్ల ఏదన్నా మర్చిపోయిందేమో! ఉహుం, కాదని తెలిసిపోయింది.

"చలిగా వుంది కదూ!" అతను నవ్వాడు. "పక్క సందులోకి పోనీ...."


## మీ మనశ్శక్తి

మీకున్న మామూలు మనశ్శక్తితోనూ,
మీ స్పర్శశక్తితోనూ ఎలాంటి నొప్పయినా
క్షణాల్లో తగ్గించవచ్చు. ఎలాంటి రోగమైన
నివారించవచ్చు. ఇదంతా ఒక్క రోజులో
నేర్చుకోవచ్చు. ఇంకా ఎన్నో అద్భుతాలు చేయ
వచ్చు. వందలాది ఆశ్చర్యపోతున్నారు.
మీరూ నేర్చుకోండి. పోస్టేజితో వెల రూ. 10/-

K. S. Reddy. M. A.
WONDER LANDS, STATE BANK ROAD, TENALI
A. P. (S. INDIA)

"గాంధీచౌక్‌కి తిన్నగా యెల్లాలం డయ్యా" రంగడికి బోధపడలేదు.

"తెలుసులేరా.... యేదన్నా మంచి చోటుకి తీసుకెళ్ళు...."

రంగడు ఆశ్చర్యపోయాడు. రిక్షా నెమ్మదిగా కదులుతున్నది.

"బాబూ.... అంటే...."

"అదేరా.... మరో పావలా ఇస్తాలే. నచ్చితే రూపాయిస్తా. మాంచి చోటుకు తీసుకెళ్ళు" అతను నవ్వాడు.

"ఆరే.... ఆపుతావేం?"

రిక్షా ఆగింది. రంగడు కిందకిదిగాడు అతనికి చాలా బాధగా వుంది. ఎందుకో మాత్రం అర్థంకావడం లేదు. అమాయ కంగా ఇందాక రిక్షా దిగిపోయినమ్మాయి రూపం కళ్ళముందు మెదలింది. రిక్షాలో కూర్చున్నతను వికారంగా కనిపిస్తు న్నాడు రంగడికి చీకట్లో.

"అట్టాంటివేం నాకు తెలవదు. నేనె ప్పుడూ పోలేదులే."

రంగడి జవాబు అతనికి ఆవేశం తెప్పించింది.

"ఏయ్.... ఏమిటా జవాబు!" బింకం గా అరిచాడతను.

రంగడు టాప్ తీశేశాడు. మాట్లాడ లేదు. జవాబు చెప్పలేదు. పైగుడ్డతో బరువుగా మొహం తుడుచుకున్నాడు.

"నా కిరాయ్ నాకిచ్చెయ్.... నే పోవాల!" రంగడి మాటల్లో విసుగు. అసహ్యత స్పష్టంగా వున్నాయి.

చలి.... చీకటి.... తనొక్కడు.... అతనికి భయంవేసింది. కిందకి దిగాడు. జేబులోంచి రూపాయనోటు బయటికి వచ్చింది.

"ఇట్లాగే తిన్నగా పడి యెల్లిపో.... యెవురన్నా కనబడితే...."

రంగడు విసుగ్గా బెల్లులాగాడు. రిక్షా కదిలింది.

చీకట్లో అతను మాత్రం మిగిలిపో యాడు.

"ఛీ, థూ" అంటూ పక్కకి వూసాడు రంగడు. ఎదవజనమ. ముదనష్టపోడు. బంగారంలాంటి పిల్లని మాయజేస్తున్నాడు పాడు జనమ!"

ఇంకా నయ్యం ఆ యెదవతో నన్ను పోల్చుకున్నాను కాదు' చిరాగ్గా తృప్తి పడ్డాడు రంగడు.

"లచ్చమ్మ కూడుతినకుండా కూకొ నుంటది. బేగెల్లాల."

రంగడి కళ్ళముందు అంతదూరంలో రెండు నల్లకుక్కలు ఒకదానివెంట ఒకటి పరుగెడుతున్నాయి.

"సీ తెరి.... కుక్కబతుకు" రంగడు తుపుక్కున ఉమ్మేశాడు. రిక్షా కడ్డంపడి పరిగెత్తాయి ఊరకుక్కలు.